**ఆకాశవాణి హైదరబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 01.05.2026** **సమయం : 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఈ రోజు బుద్ధ పూర్ణిమ సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుభాకాంక్షలు తెలిపారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు లేహ్‌లో బుద్ధుని పవిత్ర అస్థికల ప్రదర్శనను , 2569వ బుద్ధ పూర్ణిమ వేడుకలను ప్రారంభిస్తారు.
3. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన-IV ను కేంద్ర వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఒడిశాలో ప్రారంభిస్తారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

...................................................................

**REV. PM-CONFERENCE**

న్యూఢిల్లీలో నిన్న జరిగిన 11వ దేశాధినేతల Mission కాన్ఫరెన్స్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. విదేశాలలో భారతదేశ జాతీయ ప్రయోజనాలను పెంపొందించడంపై దౌత్యవేత్తలకు విలువైన మార్గదర్శకాలను అందించారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 28 నుండి 30 వరకు నిర్వహించిన ఈ సదస్సులో, విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ప్రారంభోపన్యాసం చేశారు. 2047 నాటికి భారత దౌత్య

సంస్కరణలు అనే ఇతివృత్తంతో ఈ ఏడాది సదస్సు జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రభావాన్ని మరింత బలోపేతం చేయడం , 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడంలో దౌత్యం పాత్రపై ఈ సదస్సు దృష్టి సారించింది.

...... NSD

**PREZ- BUDDHA PURNIMA**

బుద్ధ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. .. గౌతమ బుద్ధుని జననం, జ్ఞానోదయం వంటి చారిత్రక ఘట్టాలకు ఈ పవిత్ర దినం చిహ్నమని పేర్కొన్నారు. బుద్ధుడు బోధించిన కరుణ, అహింస, శాంతి , జ్ఞానం వంటి శాశ్వత సందేశాలు మానవాళికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తున్నాయని తన సందేశంలో పేర్కొన్నారు.  అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేటి ప్రపంచంలో, శాంతి, సహనం, సామరస్య మార్గంలో పయనించేందుకు భగవాన్ బుద్ధుని బోధనలు అందరికీ స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి తెలిపారు. బుద్ధుని ఆదర్శాలను అలవర్చుకుని, కలుపుగోలుతనంతో కూడిన శాంతియుత, న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

...... NSD

**OM BIRLA - BUDHHA PURNIMA**

బుద్ధ పూర్ణిమ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ **ఓం బిర్లా** దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైశాఖ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఆత్మపరిశీలన, అవగాహన, ఆధ్యాత్మికత, మానవత్వ మార్గంలో నిరంతరం పయనిస్తామనే ఒక బలమైన సంకల్పమని పేర్కొన్నారు. గౌతమ బుద్ధుని జీవితం త్యాగం, జ్ఞానం , కరుణతో కూడిన అసాధారణ ప్రయాణమని, ఇది మానవ జీవితంలోని సంక్లిష్ట సమస్యలకు సరళమైన పరిష్కారాలను చూపిందని కొనియాడారు.

...... NSD

**AMIT SHAH - LADAKH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు  లేహ్‌లోని చోగ్లాంసర్, జీవేత్సల్‌లో బుద్ధుని పవిత్ర అస్థికల ప్రదర్శనను, 2569వ బుద్ధ పూర్ణిమ వేడుకలను ప్రారంభింస్తారు. లడఖ్ పర్యటనలో భాగంగా, లేహ్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బుద్ధిస్ట్ స్టడీస్ నుండి కార్గిల్‌లో రోజుకు 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన డెయిరీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు. రెండు రోజుల లడఖ్ పర్యటన నిమిత్తం హోంమంత్రి నిన్ననే లేహ్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా బౌద్ధ మత వేడుకలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులను పర్యవేక్షిస్తారు.

...... NSD

**SHIVRAJ SINGH CHOUHAN - ODISHA**

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఒడిశాలో పర్యటిస్తారు . రాయగడలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన-IV ను ప్రారంభిస్తారు.. ఈ పథకం కింద సుమారు 1,698 కోట్ల రూపాయల వ్యయంతో, దాదాపు 1,701 కిలోమీటర్ల పొడవు గల 827 రోడ్డు ప్రాజెక్టులను చేపడతారని మంత్రిత్వ శాఖ తెలిపింది. తద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లకు రవాణా మెరుగుపడి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వేగవంతం అవుతుందని, ఒడిశా ఇప్పటికే PMGSY కింద పురోగతిని సాధించిందని ఆ శాఖ తెలిపింది.

...... NSD

**EVE VAISHNAW - VANDE BHARAT**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ జమ్మూ తావి రైల్వే స్టేషన్ నుండి పొడిగించిన జమ్మూ-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... జమ్మూ, శ్రీనగర్ మధ్య రైలు అనుసంధానం అందుబాటులోకి రావడంతో రైల్వే రంగంలో ఒక గొప్ప మార్పు చోటుచేసుకుందని అన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రయాణికులకు జమ్మూ కాశ్మీర్‌లోని కొండ ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

బైట్ ... వైష్ణవ్

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్‌కు నేరుగా రైలు సౌకర్యం కలగడం వల్ల ప్రయాణం సులభతరం కావడమే కాకుండా, రవాణా సామర్థ్యం పెరిగి వ్యాపార కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బైట్ .....జితేంద్ర సింగ్

........NSD

**ONLINE GAMING**

భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించడంలో భాగంగా ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ రూల్స్, 2026 ఈ రోజు నుండి అమలులోకి వచ్చాయి. పరిశ్రమలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే వినియోగదారుల భద్రతే లక్ష్యంగా రూపొందించిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025 నిబంధనలను ఈ కొత్త చట్టం అమలులోకి తెస్తుంది. ఈ చట్టం ప్రకారం.. అదృష్టం, నైపుణ్యంతో సంబంధం లేకుండా అన్ని రకాల ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై పూర్తి నిషేధాన్ని విధించారు. అలాగే, అటువంటి ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించిన ప్రకటనలను, ఆర్థిక లావాదేవీలను నిషేధించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

........NSD

**కిషన్ రెడ్డి**

మూడవసారి దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మే 10వ తేదీన తెలంగాణకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుమారు 7 వేల 823 కోట్ల విలువైన పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నిన్న పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో పలు రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేయడంతో పాటు జాతీయ రహదారి నిర్మాణ పనులకు

ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను కూడా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి పని చేస్తున్నారని మంత్రి చెప్పారు.

**బైట్ ... కిషన్ రెడ్డి**

ఎం.ఎస్.ఎం

## CHITRA POURNAMI FESTIVAL

కేరళ-తమిళనాడు సరిహద్దులోని పెరియార్ టైగర్ రిజర్వ్ అడవుల్లో ఉన్న ప్రసిద్ధ మంగళా దేవి కన్నగి ఆలయంలో ఈరోజు  చిత్రా పౌర్ణమి వేడుకలు జరగుతాయి. ఈ చారిత్రక ఆలయం కేవలం చిత్ర పౌర్ణమి రోజున మాత్రమే భక్తుల సందర్శనార్థం తెరుస్తారు. ఉదయం 6 గంటల నుండి భక్తులకు అనుమతి లభిస్తుంది. అయితే, అటవీ ప్రాంతంలోకి ప్రవేశాన్ని మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు నిలిపివేస్తారు. దర్శనం అనంతరం భక్తులందరూ సాయంత్రం 5 గంటల లోపు తిరిగి వచ్చేయాలి. రాత్రి వేళ అడవిలో బస చేసేందుకు అనుమతి లేదు. భద్రతా కారణాలతో ద్విచక్ర వాహనాలు ,ట్రాక్టర్లను అటవీ మార్గంలో పూర్తిగా నిషేధించారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక వేడుక కోసం రెండు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు.

...... NSD

## KAILASH YATRA

ఉత్తరాఖండ్‌లో ప్రసిద్ధ ఆది కైలాస యాత్ర ఈరోజు  ప్రారంభం కానుంది. ఈ తీర్థయాత్రను సజావుగా నిర్వహించేందుకు పితోరాగఢ్ జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఇప్పటికే ఇన్నర్ లైన్ పర్మిట్లు  జారీ చేశామని, యాత్రికుల భద్రత , సౌకర్యార్థం సంబంధిత అన్ని విభాగాలు, ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నాయని జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ భట్ గైన్ తెలిపారు. యాత్ర మార్గంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

...... NSD

**EVE- IMD WEATHER**

రాగల  మూడు నుండి నాలుగు రోజుల పాటు ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు ఒడిశా , దక్షిణ కర్ణాటక రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అదేవిధంగా, బీహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, కేరళ, మాహే , దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో బలమైన గాలులు,ఉరుములతో జల్లులు పడవచ్చని అంచనా వేసింది. విదర్భ ప్రాంతంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాల్లో ఈరోజు  వేడి వాతావరణం ఉంటుందని IMD పేర్కొంది.

...... NSD

**VIRAT KOHLI**

బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐకాన్ అయిన కోహ్లీ, ఐపీఎల్‌లో భారత్ లో 8 వేల పరుగుల మైలురాయి దాటిన  మొదటి ఆటగాడిగా చరిత్ర సృష్టించారు. అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో నిన్న జరిగిన ఐపీఎల్  మ్యాచ్‌లో ఈ ఘనత సాధించారు. ఈ మ్యాచ్‌కు ముందు 231 ఇన్నింగ్స్‌ల్లో 7,988 పరుగులతో ఉన్న కోహ్లీ, 13 బంతుల్లోనే 28 పరుగులు చేశారు.

...... NSD

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్, 25 బంతులు మిగిలి ఉండగానే 6

వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అంతకుముందు, మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 19.2 ఓవర్లలో 155 పరుగులకు ఆలౌట్ అయింది.

...... NSD

**SHUKLA MP-I**

**01.05.2026**

**REV. PM-CONFERENCE**

Prime Minister Narendra Modi addressed the 11th Heads of Mission Conference in New Delhi yesterday. External Affairs Ministry said in a statement that Mr Modi provided valuable guidance on promoting India's national interests abroad. The Conference was organised by the Ministry of External Affairs **from 28th to 30th April.** External Affairs Minister Dr. S. Jaishankar delivered the inaugural address yesterday.

Over the course of three days, the Heads of Mission participated in yoga, brainstorming sessions, table top exercises and thematic discussions, touching upon various geopolitical developments, emerging technologies, the Bharat story, and future-ready diplomacy. This year's HoMs Conference was centered around the theme "Reforming Indian Diplomacy for 2047".

**CB/SUPARNA/MAIL/0432**

**SHUKLA MP-I**

**01.05.2026**

**PREZ- BUDDHA PURNIMA**

President Droupadi Murmu has greeted the citizens on the occasion of Buddha Purnima. In her message, President Murmu said that this sacred day marks the epoch-making events of lord Buddha's advent on earth,

enlightenment and Mahaparinirvana. She added that his eternal messages of compassion, non-violence, peace and knowledge will continue to guide the entire humanity. The president further added that in today's world which is facing numerous challenges, the teachings of Bhagwan Buddha inspires everyone to tread on the path of peace, tolerance and mutual harmony. She urged the citizens to take resolve to imbibe his ideals and contribute to building a peaceful, inclusive and just society.

**CB/SUPARNA/ISHANI/0445**

**SHUKLA MP-I 01.05.2025**

**OM BIRLA - BUDHHA PURNIMA**

Lok Sabha Speaker Om Birla has greeted the nation on the occasion of Buddha Purnima. In his message, Mr Birla said, the full moon of Vaishakh is not merely a festival, but a resolve to continuously walk the path of self-reflection, awareness, spirituality, and humanity. The Speaker said, the entire life of Gautama Buddha was an extraordinary journey of sacrifice, wisdom, and compassion that offered simple and practical solutions to the profound questions of human life. Mr Birla said, the teachings of Lord Buddha, like the Middle Path, the Four Noble Truths, and the Eightfold Path, remain just as relevant today as they were thousands of years ago. He said that Lord Buddha emphasized non-violence, tolerance, and equanimity as the foundation of life. The Speaker said that Gautama Buddha's philosophy inspires citizens to let go of ignorance, anger, and ego, and to walk the path of truth, kindness, and compassion.

**CB/Rishu/0422**

**SHUKLA MP-I 01.05.2026**

**AMIT SHAH - LADAKH**

Union Home Minister Amit Shah will inaugurate the Sacred Holy Relics Exposition of Tathagata Buddha and 2569th Buddha Purnima celebrations at JiveTsal, Photang, Choglamsar, Leh today. Mr. Shah will also be laying the foundation stone of 10 Thousand Liters Per Day capacity Dairy Plant in Kargil from Central Institute of Buddhist Studies, Leh. Home Mi9nister arrived in Leh yesterday on a two-day visit to Ladakh.

**CB/Khursheed Yousuf/Leh/MAIL/0429**

**SHUKLA MP-I 01.05.2026**

**CHITRA POURNAMI FESTIVAL**

Chitra Pournami festival at the Mangala Devi Kannagi Temple on the Keralam - Tamil Nadu border will be held today. Located inside the Periyar Tiger Reserve, the temple will open to devotees from 6 a.m. This temple inside the temple will be open only on the Chitra Pournami day. Entry into the forest will be stopped after 2:30 p.m., and all pilgrims must exit by 5 p.m. Night stay is not permitted. Trip jeeps from Kumali bus stand will operate from 5:30 a.m. to 1:45 p.m. Two-wheelers and tractors are banned.

**Smithy M Palluruthy/Thiruvananthapuram/MAIL/0500**

**SHUKLA MP-II 01.05.2026**

**VIRAT KOHLI**

Batting maestro Virat Kohli is having a record-breaking season in the

Indian Premier League (IPL). Royal Challengers Bengaluru (RCB) icon has become the first player to score 8,000 or more IPL runs in India. He achieved the feat yesterday during the IPL 2026 clash against Gujarat Titans in Ahmedabad. Kohli, who came into the contest with 7,988 runs in 231 innings, hit a quickfire 28 off 13 balls, including 21 runs off Kagiso Rabada in the second over.

**NET/0618**

**PARAS** **EP-I** **30.04.2026**

**EVE- IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy Rainfall over the North Eastern Region for the next three to four days. IMD said, Odisha and South Interior Karnataka are also expected to experience thundersquall conditions tomorrow. The Met department has predicted thunderstorms accompanied by lightning and gusty winds over Bihar, Chhattisgarh, East Madhya Pradesh, Gangetic West Bengal, Jharkhand, Kerala, Mahe, and South Interior Karnataka tomorrow. The weather agency has forecast heatwave conditions over Vidarbha tomorrow. IMD said, hot and humid weather is expected to prevail over Andhra Pradesh, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal tomorrow.

**<><>ISHANI/2031 HRS**

**SHUKLA** **NP-II** **01.05.2026**

**IPL CRICKET**

In IPL Cricket, Gujarat Titans defeated Royal Challengers Bengaluru by 4 wickets at Narendra Modi Stadium in Ahmedabad last night. Chasing 156

for victory, Gujarat Titans overhauled the target with 4 wickets in hand and 25 balls to spare. Earlier, put into bat, Royal Challengers Bengaluru scored 155 in 19.2 overs. Gujarat skipper Shubman Gill contributed 43 off 18, while Devdutt Padikkal contributed 40 off 24 for Bengaluru. Jason Holder picked up 2 wickets and took 3 catches while Arshad Khan scalped 3 wickets for Gujarat. Jason was adjudged player of the match.

Today, Rajasthan Royals will take on Delhi Capitals at Sawai Mansingh Stadium in Jaipur at 7.30 PM.

**CB/TV/NET/0408**

The Promotion and Regulation of Online Gaming Rules, 2026 came into force today, marking a significant step in regulating India's rapidly expanding online gaming sector. The Rules operationalise the provisions of the Promotion and Regulation of Online Gaming Act, 2025, aimed at ensuring user safety while promoting innovation and growth in the industry. The new framework introduces a complete ban on online money games, including those based on chance, skill, or a mix of both. It also prohibits their advertisement and financial transactions linked to such platforms. It added that violations may attract stringent penalties, including imprisonment and fines.

**<><><>**

**SHUKLA** **MP-I** **01.05.2025**

**SHIVRAJ SINGH CHOUHAN - ODISHA**

Agriculture, Farmers Welfare and Rural Development Minister Shivraj Singh Chouhan will be on a visit to Odisha today. During his visit, Mr Chouhan will participate in a program being organised by the Ministry of Rural Development in Rayagada. He will launch Pradhan Mantri Gram Sadak Yojana-IV, (PMGSY), which will extend a major developmental boost to the state. The Ministry of Rural Development informed that under this initiative, 8 hundred 27 road projects covering a total length of nearly 1 thousand 7 hundred 1 kilometres will be taken forward at a cost of over 1 thousand 6 hundred 98 crore rupees. It also said, the initiative will pave the way for 8 hundred 98 habitations to receive all-weather road connectivity for the first time, strengthening access to schools, hospitals, markets, and other essential services, while also accelerating socio-economic development.

The Ministry added that Odisha has already recorded notable progress under the Pradhan Mantri

Gram Sadak Yojana. Under various components of PMGSY, a total of 17 thousand 9 hundred 63 roads covering 74 thousand 7 hundred 25 kilometres and 7 hundred 7 bridges have so far been sanctioned in the state. Meanwhile, 17 thousand 7 hundred 60 roads spanning 71 thousand 742 kilometres and 658 bridges have already been completed. The initiative has been linked to the vision of a Viksit Bharat through improved connectivity, faster economic activity, and the empowerment of remote habitations.

**CB/SUPARNA/NITIKA/0450**

**SHUKLA MP-I**

**01.05.2026**

**KAILASH YATRA**

The Adi Kailash Yatra is set to commence today in Uttarakhand. The Pithoragarh district administration has completed all preparations for the smooth conduct of the pilgrimage. Inner Line Permits have already been issued and registered devotees will undertake the journey as per the scheduled programme.

District Magistrate Ashish Bhatgain said that all concerned departments and agencies are on alert to ensure the safety and convenience of pilgrims. He said that all necessary arrangements have been made along the yatra route.

**S/B ASHISH BHATGAIN**

**CB/Sakshi Singh, Dehradun,MAIL/0441**

**PARAS : MEENU EP-I 30.04.2026**

**EVE VAISHNAW - VANDE BHARAT**

Railways Minister Ashwini Vaishnaw has said that a major transformation has taken place in rail connectivity with the operationalisation

of the rail link between Jammu and Srinagar. Addressing the gathering after flagging off the extended Srinagar-Jammu Vande Bharat Express service from Jammu Tawi Railway Station today, Mr Vaishnaw said, it will benefit passengers from all over the country by providing access by railway to the hilly region of Jammu and Kashmir. He said, the improved connectivity has significantly enhanced the ease of transportation of both goods and passengers in the region. He noted that following the abrogation of Article 370 in Jammu and Kashmir, the region has witnessed a continuous flow of development.

The Minister noted that the Vande Bharat service in Jammu and Kashmir has witnessed hundred per cent occupancy from the very first day of operations, reflecting strong public acceptance. Mr Vaishnaw further informed that Prime Minister Narendra Modi had inaugurated the Vande Bharat train service from Katra to Kashmir in June last year, and since then, more than five lakh fifty thousand passengers have availed of this service. He said, keeping in view the rising passenger demand, the number of coaches in this train has been increased from 8 to 20.

**(Byte - Ashwini Vaishnaw)**

The Minister said that Jammu Tawi Railway Station is being redeveloped at a rapid pace with a modern design. Mr Vaishnaw informed that a total of four railway stations are currently being constructed or upgraded across Jammu and Kashmir to provide improved passenger amenities and infrastructure.

Speaking on the occasion, Union Minister of State in PMO, Dr Jitendra Singh said, the introduction of this direct train service to Jammu and Kashmir is set to significantly enhance ease of travel, improve logistics efficiency, and promote ease of doing business across the region. He emphasized that improved rail connectivity is expected to lead to a substantial rise in tourist and pilgrim inflow to important destinations in the region. Dr Singh said, this will also facilitate seamless and efficient movement of security personnel.

**(Byte - Jitendra Singh)**